# World Hearing Day Celebration March 3rd, 2021

## శబ్ద, వాయు కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

– ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా



**మన తెలంగాణ / బీబీనగర్ :** శబ్ద, వాయు కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని బీబీనగర్ ఏయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా తెలిపారు.బుధవారం బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రిలోని పిడియాట్రిక్, ఫ్యామిలి మెడిసిన్ విభాగం అధ్వర్యంలో నిర్వహించిన వినికిడి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతు శబ్ద, వాయు కాలుష్యంతో ఏటా వేలాది మంది వినికిడి కొల్పొతున్నారని ఆయన తెలిపారు.శబ్ద వాయు కాలుష్య కారకాల వల్ల కలిగే అనర్థల గురించి ప్రజలకు అవగహణ కల్పించి వాటి నివారణ కు తగు చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కోన్నారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న ఓపీ కి వచ్చిన పలువురుకి వినికిడి పరీక్షలు చేసి పలు సూచనలు చేశారు. ఏయిమ్స్ డీప్యూటి డైరెక్టర్ అనం త రావు,వైద్యులు డాక్టర్ కల్యాణి,డాక్టర్ మౌనిక రెడ్డి,డాక్టర్ శ్యామల,డాక్టర్ గోవింద్‌లు పాల్గొన్నారు.

# వాయు కాలుష్య నివారణకు కృషిచేయాలి

బీబీనగర్, న్యూస్‌టుడే: వాయు కాలుష్య నివారణకు అందరూ కృషిచేయాలని ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా తెలిపారు. బుధవారం బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రిలోని పిడియాట్రిక్, ఫ్యామిలీ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన 'వినికిడి దినోత్సవం'లో పాల్గొని మాట్లాడారు. శబ్ద, వాయు కాలుష్యంతో ఏటా వేల మంది వినికిడి కోల్పోతున్నారని తెలిపారు. ఆసుపత్రిలో పలువురు ఓపీ రోగులకు వినికిడి పరీక్షలు చేసి పలు సూచనలు చేశారు. డిప్యూటీ డైరెక్టర్ అనంతరావు, వైద్యులు కళ్యాణి, మౌనికరెడ్డి, శ్యామల, గోవింద్, రోహిత్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వికాస్ భాటియా